నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 110 మంగళవారం, 17 సెప్టెంబర్ 2024 | పేజీలు - 4 వెల : 3/-




# కొత్త రేషన్ కార్డుల జారీ





వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణలో ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ప్రకటన చేసింది.. ప్రజా పరిపాలన మార్క్‌తో మార్పునకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం.. అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డు, స్మార్ట్ హెల్త్ కార్డు జారీ చేస్తామని ప్రకటించింది. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో నాల్గోసారి సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ సోమవారం పలు కీలక అంశాలను ప్రకటించింది. అక్టోబర్‌లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. వీలైనంత త్వరగా కార్డులను జారీ చేయడం సహా జనవరి నుంచి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనతో తెలంగాణలో ఇది మరో విప్లవమాత్మకమైన మార్పు మార్క్ అంటూ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 49వేల 476 రేషన్లు కార్డులు మాత్రమే ఇచ్చారన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అదీ కూడా ఉప ఎన్నికలు జరిగిన నియోజవర్గాల్లో మాత్రమే జారీ చేశారన్నారు.అర్హులైన వాళ్లందరికి స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో అధ్యయనం చేశామన్నారు మంత్రి ఉత్తమ్. విధివిధానాల రూపకల్పనలో సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా అన్ని పార్టీలకు లేఖ రాశామన్నారు. కొందరి నుంచి సూచనలు వచ్చాయన్నారు. రాజకీయాలకు అతీతంగా సూచనలు , సలహాలను తప్పక స్వీకరిస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఈ 19లోగా ప్రజాప్రతినిధులు తమ సలహాలు సూచనలు ఇవ్వొచ్చన్నారు. 21న మరోసారి సమావేశమై ఈ నెలఖారుకల్లా విధి విధానాలను ఖరారు చేస్తామన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డ్, స్మార్ట్ హెల్త్ కార్డ్ అందుంతని భరోసానిచ్చారు. అందరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని ఈ నెలఖారు కల్లా కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇవ్వనుంది. విధివిధానాలను ఖరారు చేశాక కొత్త రేషన్, హెల్త్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆదిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది అధికార యంత్రం..

# నమో ర్యాపిడ్ రైల్ సహా వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించిన ప్రధాని మోదీ.



నమో భారత్ ర్యాపిడ్ రైల్ సహా పలు వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. గుజరాత్ అహ్మదాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగ్‌పూర్-సికింద్రాబాద్, కొల్హాపూర్-పుణే, ఆగ్రా క్యాంట్ %-% వారణాసి, దుర్గ్-విశాఖపట్నం, పుణే %-% హుబ్బళి, విశాఖపట్నం-రాయ్‌పూర్ సహా భుజ్-అహ్మదాబాద్ మధ్య తొలి మెట్రో రైలును ప్రారంభించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలిసారిగా వందే భారత్ మెట్రో రైలును భారతీయ రైల్వేశాఖ ప్రవేశపెట్టింది. ప్రారంభానికి ముందు ఈ రైలుకు నమో భారత్ ర్యాపిడ్ రైలుగా నామకరణం చేశారు. భుజ్ %-% అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 5.45 గంటల్లోనే గమ్యస్థానానికి చేరుకోనున్నది. రెండు నగరాల మధ్య టికెట్ ధర రూ.455 నిర్ణయించారు. ఈ మెట్రో రైలు గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తనున్నది. మార్గమధ్యలో అంజర్, గాంధీధామ్, భచౌ, సమాఖియాలీ, హల్వాడ్, ధృంగాధ్ర, విరామ్‌గామ్, చంద్లోడియా, సబర్మతి స్టేషన్లలో ఆగనున్నది. రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైలును తీసుకువచ్చింది. పట్టణ స్టేషన్ల మధ్య పనిచేసే సాంప్రదాయ మెట్రోలకు భిన్నంగా.. నమో భారత్ ర్యాపిడ్ రైలు అంతర నగర గమ్యస్థానాలను కవర్ చేస్తుంది. పట్టణ కేంద్రాలను చుట్టుపక్కల ప్రాంతాలతో కలుపుతుంది. ఈ రైలులో 2,058 మంది ప్రయాణించవచ్చు. 1,150 మందికి సీటింగ్ సదుపాయం ఉంటుంది. రైలులో సీటింగ్ కోసం కుషన్డ్ సీటింగ్ అమర్చారు. కోచ్‌లన్నింట్లో ఎయిర్ కండీషన్ ఉంటుంది. చూసేందుకు వందే భారత్ తరహాలో కనిపించినా.. రెండు చివర్లలో ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్లు, ఇంజిన్స్‌తో వస్తుంది. రైలులో ప్రయాణానికి ముందు మాత్రమే ప్రయాణికులు టికెట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా.. ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో రూ. 8వేలకోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని సీఎం భూపేంద్ర పటేల్, మంత్రులు ఘన స్వాగతం పలికారు.

# రీ-ఇన్వెస్ట్ సదస్సు..

## బాబుకు మోదీ ప్రత్యేక పలకరింపు



రానున్న వెయ్యి సంవత్సరాలకు సిద్ధమవుతూ సుస్థిర ఇంధన మార్గాన్ని భారత్ నిర్మిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తును పదిలపరిచేందుకు సౌర, పవన, అణు, జలవిద్యుత్‌పై భారత్ దృష్టి సారించిందని తెలిపారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో జరుగుతున్న నాలుగవ అంతర్జాతీయ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ %-% రీ-ఇన్వెస్ట్ సదస్సను ప్రధాని మోదీ ప్రారంభించారు. భారత్‌లో చమురు, గ్యాస్ నిల్వలు లేవని విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఉన్నత శిఖరాలకు చేరడమే కాదు ఆ ఉన్నత శిఖరాలపై కొనసాగటం భారత లక్ష్యమని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల ఈ సదస్సులో ఏపీ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ప్రభుత్వ, పరిశ్రమ, ఆర్థిక రంగాలకు సంబంధించిన దాదాపు పదివేల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ప్రధాని పరిశీలించారు. %ఎ=% సెట్ ధరించారు. తనపై ఎటువంటి ఒత్తిడి పనిచేయదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అదే సమయంలో భవిష్యత్ తరాలకు మేలు చేయాలని ఒత్తడి తనపై ఉందని అన్నారు. అవసరాలకు సరిపడా వనరులు మన దగ్గరున్నాయి కాని మన అత్యాశలకు అవి సరిపోవని తెలిపారు. నెట్ జీరో అన్నది ఫ్యాన్సీ పదం కాదని, అది భారత్ అవసరమూ, నిబద్ధత అని మోదీ అన్నారు. రీ-ఇన్వెస్ట్ సదస్సులో ప్రసంగించిన తర్వాత ప్రధాని మోదీ నేరుగా ఏపీ సీఎం చంద్రబాబును కలిశారు. వేదికపై ఆయనతో కరచాలనం చేసి ఏదో విషయాన్ని ఆయనకు వివరించారు. మైక్ శబ్దం ఎక్కువ ఉండటంతో దగ్గరకు వచ్చిన మరీ ఆయనతో ఏదో చెప్పారు. దాదాపు 15 సెకన్లు పాటు చంద్రబాబుకు మోదీ షేక్ హ్యాండ్ ఇస్తూనే ఉన్నారు.

# ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం




వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రెడ్‌కార్పెట్లు కనపడవ్. పోడియంలు కానరావ్.. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో తరతరాలుగా సాగుతున్న రాచరికపు రూల్స్‌ను బ్రేక్ చేస్తూ%ొ% ఫ్రెండ్లీ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది ఏపీ ప్రభుత్వం. కోర్టుల్లో న్యాయమూర్తి తరహాలో కూర్చునే సబ్ రిజిస్ట్రార్ సీటింగ్ పద్దతిని మార్చనుంది. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోలాగే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కూడా సింపుల్‌గానే ఉండేలా చర్యలు తీసుకుంది. ఇంతకాలం పాటించిన విధానం ప్రజలను అవమానించేలా ఉందంటూ%ొ% అన్ని ఆఫీసుల్లో రెడ్‌కార్పెట్లు, పోడియంలను తొలగించాలని నిర్ణయించింది. ప్రజలకు సేవ చేయాలే తప్ప%ొ% వారి పనుల్లో నిర్లక్షంగా వ్యవహరించొద్దని అధికారులకు స్పష్టం చేసింది. అంతేకాదు పనులు ఆలస్యమైతే%ొ% ప్రజలకు మంచినీళ్లు, టీ,కాఫీ లాంటివి అందించాలంటూ ఏపీ ప్రభుత్వం కొత్త పద్దతిని తీసుకొస్తోంది. ప్రభుత్వ ఆదేశాలతో విజయవాడ గుణదలలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పోడియంను తొలగించారు రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా. మరో రెండ్రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల రూపురేఖలు మారిపోనున్నాయని తెలిపారు. పాత పద్దతులు ప్రజలను ఇబ్బందిపెట్టేలా ఉన్నాయని వివరించారు. ప్రజలకు మర్యాదపూర్వకంగా పనులు చేసి పెట్టాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారిరైనా ఉందని సిసోడియా చెప్పారు. మొత్తంగా%ొ% ప్రభుత్వ నిర్ణయంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఎల్వీఆర్ బాలాజీ నీలాద్రి అపార్ట్‌మెంట్ గణేష్ లడ్డు వేలం



## రూ. 87 వేలకు లడ్డు దక్కించుకున్న స్వాతి, నరేష్ దంపతులు

ఉప్పల్, సెప్టెంబర్ 16 ( వాస్తవ తెలంగాణ ): ఎల్వీఆర్ బాలాజీ నీలాద్రి గణేష్ ఉత్సవాల భాగంగా ప్రతిష్ఠాత్మకమైన లడ్డు వేలం ఆదివారం సాయంత్రం ఉప్పల్ ఎల్వీఆర్ బాలాజీ నీలాద్రి అపార్ట్‌మెంట్ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేలం సందర్భంగా, స్వాతి, నరేష్ దంపతులు గణేష్ లడ్డును ₹87,000కు కొనుగోలు చేసి రికార్డు సాధించారు . ఈ ఘనతకు సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి. ఎల్వీఆర్ బాలాజీ నీలాద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ లడ్డు వేలం హిందూ సంప్రదాయాలను అనుసరించి, భక్తుల ప్రత్యేకమైన పూజలతో జరుపబడింది. గణేష్ చవితి సందర్భంగా 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడే ఈ ఉత్సవం గత 8 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.

# వేలంలో భారీ ధర పలికిన గోకుల్ నగర్ గణేష్ లడ్డు





మల్లాపూర్, సెప్టెంబర్ 16( వాస్తవ తెలంగాణ ): డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్, గోకుల్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్ పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన లడ్డు వేలం పాటకు భారీ ఆదరణ లభించింది. ఒక లక్ష 30 వేల రూపాయలతో బాల్ రెడ్డి దంపతులు లడ్డు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా లక్కీ డ్రాలో నిక్షిప్త అనే మూడేళ్ళ అమ్మాయి హోండా యాక్టీవా బండి గెలుచుకుంది. మూడు లడ్డులు వేలం వేసిన కమిటీ మొత్తం 2.86 లక్షల రూపాయలు ఆర్జించింది. ఈ కార్యక్రమంలో గోకుల్ నగర్ కాలనీ అధ్యక్షులు తోకల మల్కయ్య, కంకణాల రాజు, కృష్ణా రెడ్డి, మీసాల వెంకట్ రెడ్డి, వి ఎస్ ఎన్ రెడ్డి, సేరి రాజు, ఏపీజే అబ్దుల్ కలాం యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుల మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**– స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**

కాప్రా , సెప్టెంబర్ 16( వాస్తవ తెలంగాణ ): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ కైలాసగిరి, హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమ అనంతరం వారు అన్నదానం ప్రారంభించారు. మండపం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు మోహన్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కైలాష్, ఉల్లెం బాలరాజు, శ్రీనివాస్, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిరాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో రామన్నపేట కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామన్నపేట ఏరియా ఆసుపత్రి 100 పడకలకు పెంచాలని వైద్యులను నియమించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, వెంటనే వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ తో చరవానిలో మాట్లాడి అందుకు అవసరమైన నివేదిక అందజేయాలని ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నిక ఓట్ల కోసం ఆర్భాటంగా ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేశారని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే శంకుస్థాపనలు తప్ప ఎలాంటి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఎలక్షన్స్ ఓట్ల కోసమే రాష్ట్ర వ్యాప్తంగా శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల. వెంకట్ రాజారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెహన్, ఎండి, అక్రమ్, నోముల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కుషాయిగూడ డిపో గణనాధుని నిమజ్జనం



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ కాప్రా : తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపోలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో డిపో మేనేజర్ మహేష్ కుమార్ ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్క ఉద్యోగి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిపో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చక్ర మోహన్, సెక్రటరీ చారి, ట్రెజరర్ శ్రీనివాస్, వెల్ఫేర్ మెంబర్ నర్సింగ్ రావు, సురేందర్ గౌడ్ పరశు రాములు గౌడ్, దశరథ్, దుర్గేష్గౌడ్, సిద్ధులు, అజయ్ ఉద్యోగులు

# వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 16 (వాస్తవ తెలంగాణ ): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ రామాలయం లో కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి మిత్రబృందం వినాయక నిమజ్జనం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఉప్పల్ హిల్స్ ,కురుమనగర్ సౌత్ స్వరూప్ నగర్ ,శేష సాయి నగర్ ,పద్మావతి కాలనీ ,విజయపురి కాలనీ ,ఇందిరానగర్ ,గాంధీ నగర్, రామంతాపూర్ డివిజన్ లో ఇందిరా నగర్ ,ఓల్డ్ రామంతాపూర్ ,పి ఎస్ ,కాలనీ ,ఆర్ .టి .సి కాలనీ ఆనంద్ నగర్ ఉప్పల్ భారత్ నగర్ లో గౌరిగ కృష్ణ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పరమేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



మల్లాపూర్, సెప్టెంబర్ 16( వాస్తవ తెలంగాణ ): మల్లాపూర్ ఎన్ టి ఆర్ నగర్ కాలనీ లోని పరమేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పురోహితులు ఉప్పరపల్లి సుమన్ శర్మ ఆధ్వర్యం లో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి .ఈ సందర్భంగా పరమేశ్వర యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో పరమేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు నాగిబాబు, కృష్ణ, అంజి, రవీందర్, జావీద్, సాయి, సంపత్, గణేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి: ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 16 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలో ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రాంతాలలోని మసీదులలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామంతాపూర్ శ్రీరామాకాలనీలో ఉస్మాన్ బిన్ ఆసాన్ మసీదులో ఎండీ బురన్ (జిల్లు )ఆధ్వర్యంలో సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బురన్, తదితరులు పరమేశ్వర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి ,సందీప్ ,షాగా శ్రీధర్ సతీష్ గౌడ్ ,భాస్కర్ ,నయీమ్ అరుణ్ సాయి పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జే కే కాలనీ యూత్ అసోసియేషన్ గ్రంథాల సాయి సురేష్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ శ్రీమతి రాజ్యలక్ష్మి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ వీకే మహేష్ . ఈ కార్యాక్రమం లో కాలనీ వాసులు మల్లేష్, శ్రీనివాస్, సత్యనారాయణ,కృష్ణ, అన్నపూర్ణ,ఉమ, పార్టీ నాయకులు ఓం ప్రకాష్, శ్రూకేష్,మల్లేష్,జగదీశ్,నరేందర్,
శివ పాల్గొన్నారు..

# వినాయకచవితి లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందచేసిన సూపర్ కె వారి నందినీ సూపర్ మార్కెట్

గూడూరు, వాస్తవ తెలంగాణ: గూడూరు పట్టణం , మాళవ్యనగర్ లో %వాఖ్రాజు= ఖ% వారి నందిని సూపర్ మార్కెట్ వారు వినాయక చవితి సేల్ సందర్భంగా లక్కీ డ్రా కాంటెస్ట్ ద్వారా ఎంపికైన విజేతలకు నేడు గూడూరు నందిని సూపర్ మార్కెట్ నందు గోల్డ్ కాయిన్స్, మిక్సీలు మొదలగు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ నాణ్యమైన సం-రకులు సరసమైన ధరలకు విక్రయిస్తున్న నందిని సూపర్ మార్కెట్ ఇలాంటి బహుమతులు అందజేయడం ఆనందదాయకమని వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందజేస్తున్న ఈ సూపర్ మార్కెట్ ఇంకా కొత్త, కొత్త పథకాలతో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి స్థానిక మాజీ కౌన్సిలర్ , తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ , గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి.అబ్దుల్ రహీం, రోటరీ క్లబ్ మాజీ సెక్రటరీ తిరువ-



ూరు సురేష్ రెడ్డి , నూనె వాసు యాదవ్ , వేల్పుల రమేష్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా విజేతలు హర్షం వ్యక్తం చేశారు.

# అతి ఘనంగా అన్నదాన కార్యక్రమం

**పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ లో నీ సృష్టి నివాస్ అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు) రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు, విశేష పూజలందుకుంటున్నారు. అయితే 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ లోనీ సృష్టి నివాస్ అపార్ట్ మెంట్ లో పుట్ట భూలక్ష్మణ్, భాగ్య లక్ష్మీ హేమ, మహేష్, సుమన్, శిరీష, శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నా యి. ఆదివారం అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన మహిళలచే కోలాటం, శ్రీకృష్ణ భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ భక్తి పరవశంలో



ముంచేశాయి. అనంతరం గణేశుని లడ్డు ను 13 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. సృష్టి నివాస అపార్ట్మెంట్ సభ్యులందరూ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దండాలయ్యా - ఉండ్రాలయ్యా

- మీ అండాదండా ఉండాలయ్యా - సందడిగా నవరాత్రి వేడుకలు. డివిజన్ అధ్యక్షుడు, పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు): రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు, విశేష పూజలందుకుంటున్నారు. అయితే 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ లో స్థానిక డివిజన్ అధ్యక్షుడు, కాలనీ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద విగ్నేశ్వ-రుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నా యి. ఆదివారం అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన మహిళలచే కోలాటం, శ్రీకృష్ణ భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ భక్తి పరవశంలో ముంచేశాయి. ఈ కార్యక్రమానికి మాజీ



కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేయం గౌరీష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు గౌరీష్ ని సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సంజయ్ కుమార్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ జైన్, మల్లారెడ్డి, దుర్గా రెడ్డి, గణేష్, చారి, నాగు, వీరేష్, నరసింహ, దుర్గాప్రసాద్, రవి, బాంబే శ్రీను, బుచ్చిరెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణం నాయుడు, శోభారాణి రాజేశ్వరి, స్వప్న, సంగీత, స్వరూప, రాణి, కళ్యాణి, దుర్గ, భార్గవి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి



**-గ్రామ అభివృద్ధికి సహాయంగా ఏడు లక్షల ఖర్చు**
**-ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం**

-మహమ్మద్ నగర్ యువ నాయకుడు శేరి గొల్ల రవికుమార్ యాదవ్

మెదక్ ప్రతినిధి 16 సెప్టెంబర్ వస్తావా తెలంగాణ న్యూస్: గ్రామ



పంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకొని సర్పంచ్ గా గెలిపిస్తే తన వంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా గ్రామ అభివృద్ధికి సేవ చేస్తూ, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కొడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన శేరిగొల్ల రవి కుమార్ యాదవ్ ఆశిస్తున్నాడు. ప్రస్తుతం గ్రామంలో ఇలాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నప్పటికీ తక్షణమే తన దృష్టికి రాగానే ప్రతి సమస్య పరిష్కరిస్తూ ప్రజలకు గ్రామానికి అండగా నిలుస్తున్నాడు. రాజకీయాలకు, కులాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబ యజమానిగా అందరి సమస్యలు పరిష్కరిస్తు ప్రజల ఆదరణ పొందుతున్నాడు ఆ యువ నాయకుడు రవికుమార్ యాదవ్. యువత వైపు ప్రజల చూపు: ఎన్నికల్లో యువత సర్పంచ్గా గెలుపొందితే గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తూ తీర్చి దిద్దుతాడన్న లక్ష్యంతో ప్రజలంతా ఆయా గ్రామాల్లో యువతకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తుంది. గత పాలకుల హయాంలో గ్రామాలు రాజకీయమయంగా తయారయ్యాయని కనీసం ఈసారైనా కొత్త సర్పంచులతోపాటు యువ సర్పంచులను ఎన్నుకుంటే బాగుపడతాయి అన్న ఆలోచనతో ఓటర్లు యువత వైపు ఆశ చూపుతున్నట్లు కనిపిస్తుంది. సేవ చేయాలని ఉంది: చేరిగొల్ల రవికుమార్ యాదవ్: మహమ్మద్ నగర్: ఈసారి ఎన్నికల్లో నన్ను సర్పంచ్గా గెలిపిస్తే మీ బిడ్డగా ఆశీర్వదిస్తే కులాలకు అతీతంగా పనిచేసే అభివృద్ధి చేస్తా. గెలిపించండి సేవ చేసే భాగ్యం కల్పించండి అంటూ గ్రామంలో అనేక అభివృద్ధి పనులకు తానే స్వ-యంగా సొంత డబ్బులు ఖర్చు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నాడు కులాలకు అతీతంగా విరాళం గ్రామంలో కులాలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు చేస్తూ. ఎవరు మృతి చెందిన బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటున్నాడు. ఎన్నికలకు ముందే వెనుకాడని ఖర్చులు: గ్రామానికి వీధిలైట్ల కోసం రూ.1.50 లక్షలు, ఇనుప స్తంభాలకోసంరూ.8000, సిమెంటు పైపుల కోసం రూ.15000, కన్నారంపాఠశాల మరమ్మత్తులకు రూ.10000, సీజనల్ వ్యాధుల దృశ్య గడ్డి మందు దోమల మందు కోసం రూ.5000, గ్రామంలో వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణం మట్టి పనులు ఇతర పనులు డోర్లు టైల్స్ కోసం రూ.1.35 లక్షలు, మోరిపై సిమెంటు మెటీరియల్ కోసం రూ.10000, పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత 10/10 సాధించిన పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ వారు కోరుకున్న కళాశాలలో ఉచితంగా ఫీజులు చెల్లించి చదివించటం, గ్రామంలో 20 మృతుల బాధితులకు 5000 చొప్పున సహాయం అందించటం తో పాటు పలు సేవా కార్యక్రమాల్లో ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నాడు యువ నాయకుడు శేరిగొల్ల రవికుమార్ యాదవ్.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో,మిలాద్ఉన్ నబీ, వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, ఊరంతా ర్యాలీ తో తిరగడం జరిగింది. చేస్తారు, శుభాకాంక్షలు తెలుపుకుంటారు. మసీదుల వద్ద గుమిగూడి, ప్రవక్త జీవితం, బోధనల గురించి ఉపన్యాసాలు వింటారు. ఊరేగింపులలో పాల్గొంటారు. కమ్యూనిటీ మీల్స్, పేదలకు విరాళాలు,





సకల మానవాళికి సన్మార్గాన్ని ప్రసాదించి సర్వశక్తి,వంతుడైనఅల్లాహ్ ,ను సందేశాన్ని ప్రపంచానికి పరిచయం చేసినమహమ్మద్, ప్రవక్త జన్మదినమే మిలాద్ ఉన్ నబీ. ఈ ఏడాదిసెప్టెంబర్ 16వ తేదీన ,ఈ పర్వదినాన్ని ,ప్రపంచవ్యాప్తంగా ఉన్నఇస్లాం మతస్తులు జరుపుకొనున్నారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మూడవ నెల రబీఉల్ అవ్వల్, 12వ రోజున ఈపర్వదినాలు జరుపుకుంటారు. ముహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్-ఎ-మిలాద్ను ముస్లింలు వివిధ రకాలుగా జరుపుకుంటారు. కొత్త బట్టలు ధరిస్తారు, ప్రార్థనలు రాత్రిపూట ప్రార్థనలు కూడా వేడుకలలో భాగంగా ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రేమ త్యాగానికి ,ప్రతిరూపం అయినటువంటి మహమ్మద్ బోధనలు ఎల్లకాలం ,మీకు సన్మార్గంలో నిలపాలని కోరుకుంటూ.. మీకు మీ బంధుమిత్రులకు మిలాద్ ఉన్ నబీపర్వదిన శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మైనార్టీ ,నాయకులు, షకీల్ ,అహ్మద్ మహమ్మద్ ఆలీ ,షేక్ ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# షౌరవృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- కులావృత్తినే నమ్ముకొని బతుకుతున్న షౌరవృత్తిదారులను**
**- ఇప్పటికైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోలు**

**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ రిపోర్టర్ రవికుమార్ :** గత ఎన్నో సంవత్సరాలుగా షౌరవృత్తిదారులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు అంతేకాకుండా సౌర వృత్తిదారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు ముఖ్యంగా సోమవారం నాడు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు గారి శివకాంత్ నాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజారామ్ నాయి గారు ప్రత్యేకంగా హాజరై మాట్లాడుతూ పుల్కల్ ఉమ్మడి మండలంలో ఉన్న షౌరవృత్తిదారులు తమ రెక్కాడితే కానీ కడుపునిండా తినలేక పోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశా-రు ప్రతి కులానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెట్టినప్పటికీ కేవలం నాయి బ్రాహ్మణులకు ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు ఇకనైనా తమ మంగలి షోరావృత్తిదారులను ఇలాంటి ఆంక్షలు లేకుండా బ్యాంకులలో రుణాలను మంజూరు చేయాలని వారన్నారు అంతేకాకుండా చోళ ఉత్తిదారులను రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని ఆయన అన్నారు ప్రతి



నాయి బ్రాహ్మణునికి వారికి కావలసిన పనిముట్లు ఉచిత విద్యుత్తు వెంటనే అమలు చేయాలని వారన్నారు నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రాజారాం మాట్లాడుతూ తమ నాయి బ్రాహ్మణులకు రాజకీయాల్లో తగిన గౌరవం ఇవ్వాలన్నారు అంతేకాకుండా కులావృత్తిపై ఆధారపడ్డ ప్రతి నాయి బ్రాహ్మణునికి ఆయా బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేసి తమను ఆదుకోవాలని ఆయన అన్నారు నాయి బ్రాహ్మణులు చాలీసాలని వేతనాలతో కాలం వెలుదీస్తున్నారన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సౌరవృత్తిదారులను ఆదుకోవాలని

# కళాకారుడు ఎల్లయ్యకు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవారత్న అవార్డు

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్ సెప్టెంబర్ 16: సంగారెడ్డి రెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిదిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన వడ్డె ముద్దంగుల ఎల్లయ్యకు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవారత్న అవార్డును ఆదివారం రోజున హైదరాబాద్ లో అందజేశా-రు తాను సమాజం మార్పు కోసం గోసి గొంగడేసి వేలాది వేదికలపై కళాప్రదర్శనలు ఇచ్చారు బాలకార్మిక వ్యవస్థ, కుటీంబ నియంత్రణ,వరకట్నం నిర్మూలన,పొదుపు స్వయం సహాయక బృందాలపై, మహిళా హక్కులు,విద్యా,ఆరోగ్యం, మాత శిశు సంక్షేమం, గర్భిని స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రుపాలు తల్లిపాల ప్రాముఖ్యత,కిశోర బాలికలు బాల్య వివాహలు వంటి మహిళా చైతన్యం పై తన పాటలతో పల్లె సుద్దులతో నృత్యాలతో నాటికలతో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను తమ సేవను గుర్తించి ఇంటర్నెషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర సేవా రత్న అవార్డును సెప్టెంబర్ 15, 2024 ఆదివారం రోజు సాయంత్రం హైదరాబాద్ పిస్తా హౌస్ బంకెట్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమసేవారత్న అవార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ హెచ్ ఎం డి ముజాహిద్ , నేషనల్ చైర్మన్ షోయబ్



, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ , మరియు తెలంగాణ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ జహీర్ ఇక్బాల్ , తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలు , జర్నలిస్టులు, పోలీసుశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , సంగీత జానపద కళాకారులు రచయితలు, అంగన్ వాడి ఆశ వర్కర్లు , యువజన సంఘాల సభ్యులు , లాయర్లు , ఉపాధ్యాయులు సామాజిక సేవకులను గుర్తిస్తూ వారిని సత్కరించినట్లు వారు తెలిపారు

# పుల్కల్ మండల కేంద్రంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు: మామూళ్ల మత్తులో గ్రామ కార్యదర్శి

**రోడ్డున పడుతున్న ఆయా కుటుంబాల సభ్యులు**

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్ : పుల్కల్ మండల



కేంద్రంలో మద్యం బెల్టు షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అధిక ధరలకు మద్యం విక్రయించడమే కాకుండా వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా వారు కొనసాగిస్తున్నారు ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి స్పందించిన పాప నా పోలేదు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పుల్కల్ మండల కేంద్రంలో నడు-స్తున్న బెల్టు షాపులను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి తమ గ్రామం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బెల్టు షాపుల ఈయమాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అట్టి షాపుల లైసెన్సులను రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల అట్టి బెల్ట్ షాపులపై గ్రామస్తులంతా ఏకమై అట్టి బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :విఘ్నాలు తొలగించే మహా గణనాథుని చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అన్నారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లంబోదరునికి జ్యోతి భీమ్ భరత్ ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచే గణనాథునికి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం మండల జర్నలిస్ట్ గండేటి రాజేష్ గౌడ్, రాజశ్రీ దంపతులు ఏర్పాటుచేసిన అల్పాహారంలో జ్యోతి భీమ్ భరత్



పాల్గొన్నారు. కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, జర్నలిస్టులు, మహిళలు పాల్గొన్నారు.

# పిల్లిగుండ్ల గ్రామ గణేష్ లడ్డూను రూ. 2 లక్షల 20 వేలకు కైవసం చేసుకున్న మాజీ ఉపసర్పంచ్ ధరణి అయిలయ్య

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను వేలం పాటలో మాజీ ఉపసర్పంచ్ ధరణి ఐలయ్య మొదటి లడ్డు రూ. 2 లక్షల 20 వేలకు, రెండవ లడ్డు రూ. లక్ష 71 వేలకు కైవసం చేసుకున్నారు. మాజీ ఉపసర్పంచ్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, రెండు లడ్డూలను అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ లడ్డు వేలంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దైవచింతలతోనే ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందని ధరణి ఐలయ్య తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చాన్ పాషా, రామరాజు రెడ్డి, భాగ్యమ్మ, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, మాణిక్యం, మొగులయ్య, మహేందర్, మధుకుమార్,



రాఘవేందర్, కృష్ణ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బినామిలా వ్యవస్థ

**36 ఏళ్లుగా వాణిజ్య దుకాణాల్లో బినామీలు**
**-కొత్త వారికి అవకాశం ఇవ్వని మెదక్ పురపాలక వర్గం**



వాస్తవ తెలంగాణ మెదక్ జిల్లా ప్రతినిధి ఆంజనేయులు:మెదక్ పురపాలికకు చెందిన పటేల్ కుంటలోని 67 దుకా ణాల్లో బినామీలు కొనసాగుతు న్నారు. ఆ వాణిజ్య దుకాణాలు దశాబ్దాలుగా కొందరి చేతుల్లోనే ఉంటున్నాయి. 1988లో మూడేళ్ల కాల వ్యవధితో లబ్ధిదారులకు కేటాయించగా పురపాలిక కౌన్సిల్ తీర్మానంతో మూడేళ్లకు ఒకసారి 33శాతం అద్దె పెంచుతూ మరలా వారికే కేటాయించారు. గత 10 ఏళ్ల నుంచి అద్దె పెంచకుండా వారికే ఇవ్వడంతో పురపాలికకు రావాల్సిన ఆదాయం తగ్గింది. దుకాణం దక్కించుకున్న వారు అధిక మొత్తంలో ఇత రులకు అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటు న్నారు. అంతేకాకుండా దుకాణాల ముందు పురపాలికకు చెందిన ఖాళీ స్థలంలో చిరు వ్యాపారం చేసుకునే వారి వద్ద నెలకు రూ. 10 వేల చొప్పున అద్దె వసూలు చేస్తున్నారు. దుకాణాల్లో ఉన్న వారిని ఖాళీ చేయించి నూతన టెండర్లు వేస్తామని తీర్మానం చేసి నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఇటీవల పురపా లిక సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు.. పుర అధ్య క్షుడు చంద్రపాలు, కమిషనర్ను ప్రశ్నిం చారు. బినామీలను తొలగించడంతో పాటు టెండర్ ప్రక్రియను చేపడుతామని చెప్పి.. నెల రోజులవుతున్నా ఎలాంటి పురోగతి లేదు. దీంతో పుర అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పటేల్ కుంటలో నిర్మించిన దుకాణాలు కొన్ని రూ.6-7 వేలు, మెదక్ ప్రధాన రహ దారి పక్కన ఉన్న దుకాణాలకు రూ.15-20 వేల వరకు అద్దె తీసుకుంటున్నారు. కానీ పురపాలికకు మాత్రం కొన్ని దుకాణాలకు నెలకు రూ.3-5వేలు, మరికొన్ని దుకా ణాలకు రూ.6-8వేల అద్దె మాత్రమే చెల్లిస్తు న్నారు. దీంతో పురపాలికకు రావాల్సిన ఆదాయంలో గండి పడుతోంది. కొత్తరకం వ్యాపారానికి తెర. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెదక్ ఎంపీగా ఉన్న ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో 1984లో పటేల్ కుంటలో 67 దుకాణాలకు నిర్మించారు. 1988లో నిరుద్యో గులకు టెండర్ ప్రక్రియ ద్వారా దుకాణాలను కేటాయించారు. ప్రతి మూడేళ్లకు ఒక్కసారి రిజర్వేషన్ల ప్రకారం బహిరంగంగా టెండర్ నిర్వహించాల్సిన పురపాలిక అధికారులు 36 ఏళ్లు దాటినా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత 10 ఏళ్ల నుంచి ఎలాంటి అద్దె పెంచకుండా, కొత్త వారికి దుకాణాలను కేటాయించలేదు. 36 ఏళ్ల క్రితం టెండర్లు దక్కించుకున్న వారికే అధిక మొత్తంలో ఈ దుకాణాలు, ఉండడంతో అందులో నుంచి కొన్ని దుకాణా లను రూ.4-5 లక్షలకు ఇతరులకు అంతర్గ తంగా విక్రయించి లాభం పొందారు. మరికొం దరు ఇతరులకు అద్దెకు ఇస్తూ.. రూ.2-3 లక్షలకు అడ్వాన్సు తీసుకొని ప్రతి నెల రూ.18-20 వేలకు అద్దెకు ఇస్తున్నారు. ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తాం జానకిరామ్సాగర్, పురపాలిక కమిషనర్ మెదక్. ప్రస్తుతం ఆ దుకాణాల్లో పాత వారే ఉంటున్నది వాస్తవం. 30 ఏళు దాటిపో యింది. వారికి మళ్లీ ఇచ్చే పరిస్థితి లేదు. ఆ దుకా ణాల్లో కొన్నింటికి పైపెచ్చులు ఊడుతున్నాయి. దీనిపై రభ శాఖ అధికారుల నివేదిక కోరాం. వారి నివేదిక ఇంకా ఇవ్వలేదు. వారి సూచనల ప్రకారం ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం.

# మిత్ర యూత్ గణేష్ లడ్డూను రూ. లక్ష 11 వేల 111 లకు కైవసం చేసుకున్న సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్పల్లి ఆరవ వార్డు హనుమాన్ మందిరంలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను మండల సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి రూ. లక్ష 11 వేల 111 లకు కైవసం చేసుకున్నారు. మిత్ర యూత్ సభ్యులు సొసైటీ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి లడ్డూను అందజేశారు. సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ లడ్డు వేలంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దైవచింతలతోనే ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందని సొసైటీ చైర్మన్ తెలియజేశారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహణ.

**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి.**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం ముందుకుపోతున్నామన్నారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ %ఽ% రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంగలకు ఐడిఓసి కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి. కలెక్టరేట్ ఏవో యూనస్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలో, సామాజిక సేవకుడు అయిత పరంజ్యోతి, వినాయకుని దగ్గర అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.వినాయక చవితి సంబరాలను వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వినాయక విగ్రహం వద్ద మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క ప్రజలు కూడా పాల్గొని విఘ్నేశ్వర ప్రసాదం స్వీకరించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ,అయిత పరంజ్యోతి ,, డిష్ రాజు,,తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మావతి హెరీమ్స్ గోకుల్ నగర్ కాలనీవాసులు

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్ : మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు, పద్మాపతి హెరీమ్స్ , గోకుల్ నగర్ కాలనీవాసులు వినాయకుడికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడు ప్రజలకు ఎల్లప్పుడూ సుఖశాంతులను అందించాలని, ప్రజలందరినీ చల్లగా చూడాలని ప్రార్ధించి మరియు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదానం కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాలనీవాసులు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# టీపీసీసీ అధ్యక్షుని ప్రమాణ స్వీకారంలో బొల్లారం నాయకులు

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: టీపీసీసీ అధ్యక్షుడి'గా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్'కు తరలి వెళ్లారు. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని నాయకులు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు.



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు మసీదు నుండి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించిరూ ఇట్టి కార్యక్రమంలో ఎస్సై సుభాష్ గౌడ్ మసీదు పెద్దలు ఎండి జావేద్ పాషా. అజీజ్ ఖాన్ షర్ఫుద్దీన్. రఫీక్. ఉస్మాన్. ఫహీం రజాక్. సమద్. మోయిజ్ సమీయోద్దీన్ షరీఫ్ తదితరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం: నీలం మధు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: నూతన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎంఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. నూతన టీపీసీసీ రథసారథిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అసెంబ్లీ గన్ పార్క్ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో గన్ పార్క్ వద్ద ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్, రామచంద్రపురం డివిజన్, అమీన్పూర్ మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండప నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంగంపేట శివాలయం ఆలయానికి లక్ష విరాళం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయం ఆలయానికి జంగం వీరప్ప వారసులు ఒక లక్ష రూపాయల విరాళం రామాలయ మాజీ కమిటీ చైర్మన్ వంజరి సత్యనారాయణకి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం, రూపే రావు, నరేందర్, మన్నె రఘు, లక్ష్మణ్, వెంకటేష్, శేఖర్ రెడ్డి, కుమార్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రవికుమార్ : సంగారెడ్డి జిల్లా ఇసోజిపేట గ్రామంలో దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు, పంతులు ఆధ్వర్యంలో వినాయకుని వేద బ్రాహ్మణుతములచే గణపతి హెూమం , తొ పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందిన అనంతరం దుర్గ భవాని యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వంటకాలకు అన్నం పరబ్రహ్మం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని యూత్ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వినాయకుని వద్ద నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొని భగవంతుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వినాయకుడిని భక్త శ్రద్ధతో వేడుకున్నారు, ఈ మహానదాన కార్యక్రమంలో దుర్గ భవానియూత్ సభ్యులు, నరేష్ కుమార్ చాకలి శ్రీశైలం చాకలి భరత్ కుమార్ సాలె శ్రీకాంత్ చాకలి నవీన్ చాకలి



శ్రీకాంత్ చాకలి ఉపేందర్ చాకలి అనిల్ గౌండ్ల కళ్యాణ్ రామ్ గౌడ్ గౌండ్ల శివకుమార్ గౌడ్ కాలనీ పెద్దలు కాలనీ వాసులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగారం ఈస్ట్ గాంధీ నాగర్ తృషుల్ యూత్.

**అన్నప్రసాద వితరణ లొ పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ వినయక నవరాత్రి ఉత్సవాలలో త్రిశూల్ యూత్ ఈస్ట్ గాంధీనగర్ 15 వ వార్డ్,పోతంశెట్టి వెంకటేశ్వర రావు అధ్వర్యంలో గణపతిపూజ మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రాంరెడ్డి, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శ్యాంప్రసాద్,కర్ర వెంకటేశ్వర్ పటేల్, నక్క కిషోర్, రవీంద్రరెడ్డి, జంగా రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, సతీష్ రెడ్డి, కమలాకర్, తెలంగాణ రవి, రమణ చారి, పెద్దిరెడ్డి, జయకుమార్, సురేందరెడ్డి, వినయ్, సురేందర్ గౌడ్, నర్సింగ్, మరియు కలని వాసులు మహిళా మణులు, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794